# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 30-06-2025 సమయం : సాయంకాలం 6 గం. 10 ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ అమరావతి కేంద్రంగా 2026 జనవరి 1 నుంచి క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు.
- ❖ రాష్ట్రంలో ఎం.ఫిల్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సులను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
- ❖ తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి గ్రామంలో రేపు జరిగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.
- ❖ నెల్లూరులో జూలై 6న నుండి నిర్వహించే రొట్టెల పండుగ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.
- ❖ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాలలో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కూరుస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.

=========================

అమరావతి కేంద్రంగా 2026 జనవరి 1 నుంచి క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడలో జాతీయ వర్క్ షాప్ ను ఈ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... క్వాంటం శాటిలైట్ ఆవిష్కరణలతో సరికొత్త సాంకేతికతకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలుకుతుందని చెప్పారు. రాష్ట్రంలో క్వాంటం కంప్యూటింగ్‌ను విశేషంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌ను యువత అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొంటూ...

(వాయిస్ 43 సెకన్లు)

=========================

దక్షిణాసియాలోనే మొదటి క్వాంటమ్ వ్యాలీ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు అవుతోందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అధికంగా వస్తాయని అన్నారు. విజయవాడలో ఈ రోజు క్వాంటమ్ వ్యాలీపైన నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ... అత్యాధునిక సదుపాయాలతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు అవుతోందని తెలిపారు. దీని ద్వారా లక్షకు పైగా ఉద్యోగాలు సమాచార సాంకేతిక రంగం ఐటీలో లభిస్తాయని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. అలాగే అంకుర పరిశ్రమలకు, వినూత్న ఆలోచనలకు క్వాంటమ్ వ్యాలీ పార్క్ వేదికగా లోకేష్ అభివర్ణించారు.

========================

రాష్ట్రంలో ఎం.ఫిల్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సు ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. విజయవాడలో ఈ రోజు జరిగిన ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, పిడిసిపి కోర్సుల ప్రారంభ కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి వ్యాధినిర్ధరణ చికిత్స అందించటంలో క్లినికల్ సైకాలజిస్టులు కీలకపాత్ర పోషిస్తారని చెప్పారు. క్రమేపీ పెరుగుతున్న మానసిక సమస్యల నేపథ్యంలో ఈ కోర్సుల ఆవశ్యకత మరింతగా పెరిగిందని మంత్రి పేర్కొంటూ...

(వాయిస్ 24 సెకన్లు)

========================

తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి గ్రామంలో రేపు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్థానిక సభా ప్రాంగణాన్ని ఈ రోజు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కలెక్టర్ పి. ప్రశాంతి, సంయుక్త కలెక్టర్ ఎస్. చినరాముడు, రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్. మురళీకృష్ణ, డీఎస్పీ జి.దేవకుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

========================

నెల్లూరులో జూలై 6వ తేదీ నుండి జరగనున్న రొట్టెల పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. దర్గా ప్రాంతంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆయన ఈరోజు పరిశీలించారు. స్వర్ణాల చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కలను తొలగించే పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రొట్టెల పండుగకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా వివిధ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు.

విరామం

========================

రాష్ట్రంలో గుంతలు లేని రహదారులను రూపొందించడంలో రోడ్లు భవనాల శాఖ సమర్ధవంతమైన పాత్రను పోషించిందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు. విజయవాడలో ఈ రోజు జరిగిన పలువురు ఉన్నతాధికారుల పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత సంవత్సర కాలంలో ఆర్ అండ్ బీ శాఖ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని అన్నారు.

========================

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, డిఆర్డీఏ పిడి సుధారాణిలతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి 112 వినతులను స్వీకరించారు.

========================

"ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్ పరిధిలో పలాస తహసిల్దార్ కార్యాలయం వద్ద కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సారధ్యంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిఆర్ఓ ఎం.వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. పద్మావతిల నేతృత్వంలో ఈ రోజు ప్రజల నుండి వినతులు స్వీకరించారు.

========================

విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం మండలం కెంగువ గ్రామంలో సుమారు 55 లక్షల రూపాయలతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అవసరమయ్యే క్రీడా సామగ్రి కొనుగోలుకు వ్యక్తిగతంగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన ప్రకటించారు.

========================

ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) సేవలను వికాలాంగులు సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కోరారు. జిల్లాలో రావులపాలెం కేంద్రంగా దివ్యాంగులకు ఉపకరణాలను కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావుతో కలసి కలెక్టర్ ఈ రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, వికలాంగుల సాధికారత విభాగం వికలాంగులకు కృత్రిమ పరికరాలు, సరపరా చేస్తోందని అన్నారు.

========================

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాలలో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కూరుస్తాయని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ వివరాలను వాతావరణ శాఖ అధికారి తెలియచేస్తూ...

(వాయిస్ 29 సెకన్లు)

========================
========================